## ముక్కంటి బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహకరించండి

**-ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఈనెల 13నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతానికి మీడియా సహకరించాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ముక్కంటి ఆలయ పరిపాలనా భవనంలో శుక్రవారం ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు, లోటుపాట్లపై పాత్రికేయుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి యేటా నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాల విజయవంతంలో మీడియాదే కీలక పాత్రన్నారు. 'మన ఊరు..మన గుడి.. మన ఉత్సవాలు' అన్న సదుద్దేశంతో మీడియా ముందుకెళతోందన్నారు. ఈ ఏడాది నిర్వహించే ఉత్సవా లను సైతం అదే తరహాలో విజయవంతం చేయాలని కోరారు. మీడియాకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సహకారంతో ధర్మకర్తలమండలి, ఆలాయాధికారుల సమన్వయంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మహాశివరాత్రి, లింగోద్భవం నాడు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి సామాన్య భక్తులు సైతం లింగోద్భవ దర్శనం కలిగేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయం లోపల, బయట భక్తులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. అందరి సహకారంతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేసేందుకు కంకణబద్దులమై ఉన్నామని స్పష్టం చేశారు. మీడియా సంపూర్ణ సహాయ సహకారాలాందించాలని కోరారు. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు తక్షణమే భర్త వేయాలి

**విశాలాంధ్ర- తిరుపతి** :ఎస్వీ యూనివర్సిటీ నందు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తక్షణమే భర్త చేయాలని ఆధ్వర్యంలో యూనివర్సిటీ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనివర్సిటీ అధ్యక్షులు సుందర్ రాజు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కేటాయించిన రెగ్యులర్ పోస్టుల 572 ఉండగా ఎప్పటికప్పుడు అధ్యాపకులు ఉద్యోగ విరమణ చేస్తుండడంతో శాశ్వత అధ్యాపకుల సంఖ్య 167 కు చేరింది యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కలిపి మొత్తం 54 విభాగాలు ఉన్నాయి 167 మంది విభాగాధిపతులుగా ప్రత్యేక విధుల్లో ఉంటారు. దీంతో విభాగాల బోధన చక్కదిద్దే పరిస్థితి లేదు. కొన్నేళ్ల నుంచి కూడా అకాడమిక్ కన్సల్టెంట్, గెస్ట్ ఫ్యాకల్టీ చేసిన వారిని నియమించుకుని బోధన రంగాన్ని నెట్టుకొస్తున్నారు. ఒకప్పుడు యూనివర్సిటీ పరిశోధన రంగంగా విరుజిల్లింది కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి ప్రాజెక్టులు నిర్వహించేవారు. ప్రతిష్టాత్మకమైన తదితర పరిశోధన సంస్థలు పదుల సంఖ్యలో వచ్చేవి. కాని శాశ్వత అధ్యాపకులు లేనందువలన నిధులు మంజూరు చేసుకునే పరిస్థితి లేదు. ప్రస్తుతం 167 మంది శాశ్వత అధ్యాపకులు ఈ ఏడాది జులై నాటికి 30 మంది ఉద్యోగ విరమణ చేస్తున్నరు. కాబట్టి తక్షణమే ఖాళీగా ఉన్న ఆధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ విందు చంద్ర నాయకులు అనిల్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్), తిరుపతి మధ్య అవగాహన ఒప్పందం

**విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్** : సామాజిక బాధ్యత కలిగిన సంస్థగా ఇండియన్ ఆయిల్, తమ వ్యాపార ప్రా?ధాన్యతలకు మించి, సామాజికాభివృద్ధికి తోడ్పాటునందించడంలో ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా, తాము అత్యంత జాగ్రత్తగా తీర్చిదిద్దిన సామాజిక బాధ్యత కార్యక్రమాలు (సీఎస్ఆర్) ద్వారా సమాజ అభివృద్ధికి అశేషంగా కృషి చేస్తుంది. తమ సామాజిక నిర్వహణ కార్యక్రమాలు మరియు సీఎస్ఆర్ కార్యక్రమాలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి చెందిన టెరిషియరీ రిఫరల్ కేంద్రం మరియు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న రోగులు సేవలనందిస్తున్న శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్)తో ఓ అవగాహన ఒప్పందం చేసుకుంది. దీనిలో భాగంగా తమ సీఎస్ఆర్ కార్యక్రమాల కింద వైద్య పరికరాలను అందించనుంది.ఈ ఒప్పందంపై సంతకాలను నేడు టీటీడీ, తిరుపతి ఆఫీస్ ఆఫ్ ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వద్ద బీ అనిల్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ స్టేట్‌హెడ్, తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్, ఇండియన్ ఆయిల్ మరియు డాక్టర్ ఆర్ రామ్, మెడికల్ సూపరిండెంట్, స్విమ్స్ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ వీ ధర్మా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టీటీడీ వి సతీష్ కుమార్, డైరెక్టర్ (మార్కెటింగ్), ఇండియన్ ఆయిల్, ఎం గురుమూర్తి, పార్లమెంట్ సభ్యులు, తిరుపతి మరియు డాక్టర్ ఎస్ దత్తాత్రేయ రావు, ఇండిపెండెంట్ డైరెక్టర్, ఇండియన్ ఆయిల్ పాల్గొన్నారు.ఈ ఒప్పందం ప్రకారం, ఇండియన్ ఆయిల్ ఇప్పుడు స్విమ్స్ 3 టెస్లా ఎంఆర్ఐ (మాగ్నెటిక్ రిసోనెన్స్ ఇమేజింగ్ యంత్రసామాగ్రి మరియు 4డీ స్కాన్‌ను 22 కోట్ల రూపాయల వ్యయంతో సమకూర్చునే అవకాశం అందిస్తుంది. వీటిద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు మెరుగైన చికిత్సనందించడం సాధ్యమవుతుంది. ఇండియన్ ఆయిల్ మరియు టీటీడీలు దీనిని అతి సన్నిహితంగా పర్యవేక్షిస్తాయి. ఈ కార్యక్రమంలో ఏ వీ ధర్మారెడ్డి , ఈఓ, టీటీడీ మరియు వి సతీష్ కుమార్, డైరెక్టర్ (మార్కెటింగ్) , ఇండియన్ ఆయిల్ చేపట్టిన కార్యక్రమం. టీటీడీ నుంచి ఈ కార్యక్రమంలో ఎస్ భార్గవి, ఐఏఎస్, జెఈఓ మరియు డాక్టర్ బి వెంగమ్మ, డైరెక్టర్ వీసీ, స్విమ్స్ ఓ. బాలాజీ,ఫైనాన్షియల్ అడ్వైజర్ తో పాటుగా ఇండియన్ ఆయిల్ నుంచి అజయ్ శ్రీవాస్తవ, జీఎం, కైలాష్ కాంత్, డీజీఎం మరియు రోహిత్ మోహన్, తిరుపతి డివిజన్ రిటైల్ సేల్స్ హెడ్ పాల్గొన్నారు.

## 120 హీరో మోటార్స్ ద్విచక్రవాహనాలు పోలీసు శాఖకు వితరణ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతి పోలీస్ పెరేడ్ మైదానం లో శుక్రవారం ద్విచక్రవాహనాల వితరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి, జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి, హీరో మోటార్ అధినేత మోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా హీరో మోటార్స్ యాజమాన్యం వారు కార్పొరేట్ సామజిక భాధ్యత(సి.ఎస్.ఆర్) లో భాగంగా అధునాతన 120 హీరో గ్లామర్ ద్విచక్రవాహనాలను జిల్లా పోలీసు శాఖకు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాకు అనేక సవాళ్ళు ఉన్నాయని రాష్ట్రంలో తిరుపతి నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం. తిరుపతి నగర కేంద్రంగా తిరుమల పుణ్యక్షేత్రం, ఎడ్యుకేషనల్ హబ్, ఇండస్ట్రియల్ హబ్ ఉన్నందున అనునిత్యం నగరానికి 2.5 లక్షల నుండి 3 లక్షల వరకు ప్రజల రాకపోకలున్నాయి. అందువలన నగరంలో శాంతి భద్రతలను కాపాడే విషయంలో విధి నిర్వహణలో పోలీస్ శాఖకు సరైన పెట్రోలింగ్ వాహనాలు లేక సిబ్బంది తమ సొంత వాహనాలతో గస్తీ కాస్తున్నారు ఈ విషయాన్నీ గమనించిన హీరో మోటార్స్ యాజమాన్యం వారు కార్పొరేట్ సామజిక భాధ్యత లో భాగంగా అధునాతనమైన పూర్తి పోలీస్ పరికరాలతో అమర్చిన 120 ద్విచక్రవాహనాలను పోలీస్ శాఖకు అందించే కార్యక్రమాన్ని చెప్పటడం చాలా అభినందనీయమన్నారు.అనంతరం జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో 53 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మరియు శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి పోలీస్ సిబ్బంది విధిల నిర్వహణలో తమ సొంత వాహనాలను ఉపయోగించడం తరచుగా జరుగుతూ ఉంది. ఈ విషయాన్నీ గమనించిన సదరు హీరో మోటార్స్ కంపెనీ యాజమాన్యం వారు శాఖాపరమైన అనుమతితో 120 అదునాతమైన ద్విచక్రవాహనాలను పోలీస్ శాఖకు ఇవ్వడం జరింగింది. వీటి వలన పోలీసు శాఖ దినసరి విధులలో భాగంగా పగటి, రాత్రి గస్తీలకు, దిశా పెట్రోల్లింగ్ లను మరింత శక్తివంతంగా నిర్వర్తించదానికి ఎంతో దోహదపదుతుందన్నారు. పోలీసు వారు విధి నిర్వహణలో అల్లరి మూకలను చెదరగోట్టాలన్న, శాంతి భద్రతల సమస్యలను పరిస్కరించాలన్న శారీరక శ్రమతో చాలా కష్టపడుతున్నారు ఈ అధునాతనమైన ద్విచక్రవాహనలలో అత్యాధునిక హంగులతో అమర్చిన మైక్ సిస్టం, లైట్ సిస్టం , సైరన్ సిస్టం వంటి ప్రత్యేకతలు ఉన్నందున ప్రజలతో మరింత సులభతరంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి మరుగైన అవకాశం ఉందన్నారు. అనంతరం డి.జి.పి కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి కూడా వారి తరవున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయమని సూచించారని, హీరో మోటార్స్ యాజమాన్యం ప్రజా ప్రయోజనాల కోసం కోవిడ్ సమయంలో దేశ వ్యాప్తంగా మాస్కులు, భోజనాలు ఏర్పాటుతో పాటు మహిళల భద్రతపై ప్రత్యక అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి. లు వెంకటరావు అడ్మిన్, కులశేఖర్ ఎల్ అండ్ ఆర్డర్, విమల కుమారి క్రైమ్, సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర, లక్ష్మీనారాయణ రెడ్డి ఎఆర్, డిఎస్పి లు సురేంద్ర రెడ్డి ఎస్బి, నరసప్ప వెస్ట్, సురేష్ క్రైమ్, జగదీష్ నాయక్ శ్రీసిటి, నంద కిషోర్, రవీంద్ర రెడ్డి ఎఆర్, ఎం.టి.ఓ రెడ్డప్ప రెడ్డి, హీరో మోటార్స్ చక్రవర్తి, రాజేష్ కుమార్, కిరణ్, డీలర్స్ పృథ్వి రెడ్డి, మోహన్ రెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న తలకోన సిద్దేశ్వర స్వామి

**విశాలాంధ్ర : తిరుపతి :** ఎర్రవారిపాలెం మండలం నెరబైలు పంచాయతీలో వెలిసిన ప్రముఖ ప్రఖ్యాతగాంచిన తలకోన సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయం రంగులతో ముస్తాబవుతున్నది. అలాగే భక్తులు ఉపవాస దీక్ష ముగించు కొనడానికి కాలిక కోనేరు పనులు ఆలయ చైర్మన్, మరియు ఈవో జయకు మార్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఇటువంటి ఆటంకము కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళరు - చదువు చెప్పరు

**జడేరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల తీరు ఇది**

విశాలాంధ్ర- సత్యవేడు: తల్లిదండ్రుల తర్వాత గురువే దైవమంటారు.పిల్లలకు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతల బాధ్యత కూడా ఉపాధ్యాయులపై ఉందనుటలో సందేహం లేదు. అయితే కొందరు ఉపాధ్యాయులు పాఠశాలలకు సకాలంలో విధులకు హాజరై పిల్లలకు విద్యా బోధన చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు వినివిస్తున్నాయి. ఇందుకు సత్యవేడు మండలం జడేరి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల దుస్థితి నిదర్శనంగా నిరుస్తోంది.ప్రస్తుతం జడేరి ప్రాథమిక పాఠశాలలో ఒకే ఒక టీచరు పనిచేస్తున్నారు.అయితే ప్రాథమిక పాఠశాల ఉదయం 9 నుంచి సాయంత్రం మూడున్నర వరకు కొనసాగుతోంది.మధ్యాహ్నం భోజన విరామ సమయం 12 నుంచి ఒక గంట వరకు ఉంటుంది.పైగా ప్రస్తుతం ప్రభుత్వం కూడా ముఖ ఆధారిత హాజరు నమోదును ఇటీవల ప్రవేశపెట్టింది.అయితే పాఠశాల నిర్వహణపై పగడ్బందీగా అనేక చర్యలు తీసుకుంటున్న ఉపాధ్యాయ కొందరు విధులకు ఆలస్యంగా వెళ్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే జడేరి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపా ధ్యాయుడు సకాలంలో పాఠశాలకు రావడంలేదని పలువురు విద్యార్థులు వాపోతున్నారు.గురువారం మీడియా పరిశీలనలోనూ ఇది బట్టబయలయ్యాయి.ఉదయం పది కావస్తున్న జడేరి ప్రాథ మిక పాఠశాలలో ఉపాధ్యాయుడు రాని పరిస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయుడు రాకపోవడంతో పిల్లలు పాఠశాల ఆవరణలో ఆడుతూ పాడుతూ పరుగులు తీసే పరిస్థితి దాపురించాయి. దీంతోపాటు ప్రతిరోజు మాసారు ఉదయం 9:30 పైనే వస్తాడని పిల్లలు కొందరు చెప్పడం గమనార్హం. ఒక ఆధారిత ఆదరణ నమోదు ప్రక్రియను ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధ్యాయుల కొందరు ఆలస్యంగా పాఠశాలకు వెళ్లడంపై విమర్శలు ఉన్నాయి.పైగా ఓకే టీచర్ ఇక్కడ పని చేస్తున్న ఆలస్యంగా రావడంతో ఉదయం పాఠశాల ప్రారంభ సమయంలో పిల్లలకు కనీసం వందేమాతరం ప్రార్థన కూడా లేకుండా పోయింది. అయితే ప్రస్తుతం జడేరి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టీచరు దాదాపు ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్నారు.అయితే ఇక్కడ పనిచేస్తున్న టీచర్ పిల్లలకు విద్యా బోధన చేయాల్సి ఉండగా ఇంతకు భిన్నంగా గుత్తేదారులుగా అవతారం ఎత్తడం విమర్శలకు దారితీస్తోంది.ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు దీనిపై స్పందించి జడేరి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరయ్యేటట్టు చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు విద్యా బోధన సక్రమంగా అందేలా చూడాలని పిల్లల తల్లిదండ్రులు పలువురు కోరుతున్నారు.

## బాల్యవివాహాలతో బాలికల బతుకు దుర్భరం

**పేదరికం అవగాహన లోపంతోనే బాల్య వివాహాలు**

**బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం: అబ్బా భట్లపల్లి సర్పంచ్ రమణయ్య**

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బాల్య వివాహాలతో బాలికల బతుకు దుర్భరం అవుతుందని, పేదరికం అవగాహన లోపంతోనే బాల్య వివాహాలు జరుగుతున్నాయని అబ్బా భట్లపల్లి సర్పంచ్ రమణయ్య తెలిపారు. శ్రీకాళహస్తి గ్రామీణ మండలం, అబ్బాభట్లపల్లి గిరిజన కాలనీలో ప్రజాప్రగతి ట్రస్టు, వేడం ఎగువీధి సుబ్బానాయుడు కండ్రిక గ్రామ సచివాలయాలు సంయుక్తంగా బాల్య వివాహాలతో అనర్థాలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అబ్బా భట్లపల్లి సర్పంచ్ రమణయ్య మాట్లాడుతూ పేదరికం కుటుంబ భారం ఎక్కువ మంది ఆడపిల్లలు ఉండుటవలన బాల్య వివాహాలు గ్రామీణ ప్రాంతాల్లో జరుగుచున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్య ంగా గిరిజన కుటుంబాలలో బాల్య వివాహాలు జరుగుచున్నాయని, వీటిని స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ అధికారులతో కలిసి అరికడదామని పిలుపునిచ్చారు. ప్రజాప్రగతి ట్రస్ట్ శ్రీకాళహస్తి డివిజన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల్య వివాహాలతో చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికల జీవితాలు అనర్థాలు, అస్తవ్యస్తం, భవిష్యత్ అంధకారం అవుతున్నదని తెలిపారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల శారీరిక మానసిక సమస్యలతో సతమవుతున్నారని, కనుక బాలికలు విద్యతోనే తమ జీవితాన్ని బాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వీటిని, అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వేడం గ్రామ సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి మమత మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 నిబంధనలు 2012 గురించి వివరించారు. బాలికలకు 18 సంవత్సరాల పూర్తి కాకుండా, బాలురకు ఇరవై ఒక్క సంవత్సరాలు పూర్తికాకుండా వివాహం చేయడం నేరమని, ప్రోత్సహిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. బాలికలను వేధిస్తే చైల్డ్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100 సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఎగువీధి మహిళా సంరక్షణ కార్యదర్శి మాధవి సుబ్బానాయుడు కండ్రిగ మహిళా సంరక్షణ కార్యదర్శి దిశా చట్టాన్ని గురించి వివరించారు. బాలల అక్రమ రవాణా బాలికల వేధింపులు ఉంటే ఉంటే తమ దృష్టికి తేవాలని తెలిపారు. బాల్య వివాహాలు నిరోధక చట్టం గురించి పోస్టర్లు విడుదల చేసి ప్లే కార్డ్స్ తో బాల్య వివాహాలు నిరోధించాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, అంగన్వాడి టీచర్ మహేశ్వరి, గ్రామస్తులు కిషోర్, బాలికలు, మహిళలు, ప్రజాప్రగతి ట్రస్ట్ సిబ్బంది చెంచురామిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 6న తిరుపతి కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి: బికెఎంయు



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జగనన్న గృహాలకు ఐదు లక్ష రూపాయలు, టి ట్కో లబ్ధిదారులకు వెంటనే ఇండ్లు చూపించాలని కోరుతూ ఈ నెల 6న తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి రూరల్ మండలం, భగత్ సింగ్ కాలనీలలో తొండమనాడు, పుల్లారెడ్డి కండిగ ఎగువీధి, అమ్మపాలెం ఏపీ వ్యవసాయ కార్మికులకు సంఘం జిల్లా అధ్యక్షులు జై తులసి రాజన్, జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలు వ్యవసాయ కూలి పై ఆధారపడి జీవిస్తున్నటువంటి నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ఇంటికి లక్ష్య ఎనభై వేలు రూపాయలు మంజూరు చేస్తే పెరిగిన స్టీలు, సిమెంటు, ఇసుక సామాన్య మధ్య తరగతి కుటుంబాల వారు ఇంటిని నిర్మించుకోలేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తే గాని ఇల్లు పూర్తి అవ్వదని అన్నారు. అదేవిధంగా టిడ్కో లబ్ధిదారులు ఇంటి అద్దెలు కట్టలేక నాన్న ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవలసిన ప్రభుత్వం గాని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, అందువలన తిరుపతిలో 6న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ ధర్నాకు భూ పోరాటాల రథసారథి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఏ.రామానా యుదు, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి.మురళి హాజరవుతున్నారని, కావున జగనన్న లబ్ధిదారులు, టిడ్కో లబ్ధిదారులు ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్దకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో శ్రీ రాజయ్య, వినాయక, టీ.మణి, రాగమ్మ, శివయ్య, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం నిర్మూలనే లక్ష్యంగా గడప గడపకు సంక్షేమ పథకాలు

**- తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పేదరికాన్ని రూపుమాపేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి గడప గడపకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడు ఆర్థికంగా బలోపేతమయ్యాడు.. వలుచోట్ల ప్రజలు స్వచ్ఛందంగా ముందు కొచ్చి సీఎం జగన్ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. శుక్రవారం సి.మల్లవరం పంచాయతీలో గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని ఎంపీపీ నిర్వహించారు. ముందుగా గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకగా, పార్టీ శ్రేణులు గజ మాలలు, శాలువలతో సత్కరించారు. దారి పొడవునా పూల వర్షం కురిపించగా, బాణసంచా పేలుళ్లతో మోత మ్రోగించారు. అంతకుముందు ఎంపీపీకి మల్లంగుంట సర్పంచ్ మొక్కల భారతి, ఉప సర్పంచ్ షేహనాజ్ బేగం స్వాగతం పలికారు.ఇంటింటికి వెళ్లిన ఎంపీపీ మోహిత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్ లెట్ లను అందజేశారు. ఈ సందర్భం గా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన, ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించి ప్రతి ఇంట్లో చదువుకుంటున్న పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని తెలిపారు. వాలంటీర్ల ద్వారా ప్రతి పథకాన్ని ప్రజల ఇంటి వద్దకే చేర్చడం హర్షనీయమనన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరంగా తన నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు సంకల్పిస్తున్నారాన్నారు.

## పక్కాగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు అమలు కావాలి

**విశాలాంధ్ర - చిత్తూరు** : నగరపాలక సంస్థ పరిధిలో "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాలను క్షేత్రస్థా యిలో పక్కాగా చేపట్టాలని నగరపాలక ఆరోగ్య అధికారి డా. లోకేష్ చెప్పారు. నగర కమిషనర్ జె అరుణ అదేశాల మేరకు శుక్రవారం నగరపాలక పరిధిలో "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాలు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. 9వ వార్డు పరిధిలో నిర్వహించిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జి.ప్రకాషం, మలేరియా అధికారి శ్రీనివాసులు, ఎంహెచ్వో డా.లోకేష్‌లు ప్రారంభించారు. ర్యాలీగా వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతి గృహంలోనూ డ్రైడే పాటించడం ద్వారా రోగాల బారి నుండి తప్పించుకోవచ్చన్నారు. స్థానికంగా పలు గృహాల వద్ద పాత్రలో నిల్వ చేసే నీటిలో లార్వాలను, వాటి వల్ల వ్యాపించే రోగాల గురించి స్థానికులకు అవగా హన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంటువ్యాధులు, కీటక జనిత వ్యాధులపై నగరపాలక పరిధిలో అన్ని వార్డుల్లో ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి రామచంద్రారెడ్డి, సబ్ యూనిట్ అధికారి పీరూ సాహెబ్, హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణారెడ్డి, నగరపాలక వార్డు కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ మన సునీల్ విజయవంతం కావాలి

**- టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

విశాలాంధ్ర - గూడూరు :ఈ నెల 6వ తేదీ నుండి గూడూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నిర్వహిస్తున్న ఇంటింటికి సునీల్ కుమార్ కార్యక్రమం నిర్విఘ్నంగా ఆటంకాలు లేకుండా జరగాలని గూడూరు ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో టిఎన్ఎస్ఎఫ్ కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు రాజా వీధిలో ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్, తెలుగు యువత నాయకులు సునీల్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి గూడూరు నియోజకవర్గంలో ఇంటింటికి సునీల్ కుమార్ కార్యక్రమం ప్రారంభమవుతోందన్నారు. ఈ కార్యక్ర మం ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా జరగాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని న్నారు. ఈ పూజ కార్యక్రమంలో సందీప్, సునీల్, దయాకర్, శ్రీకాంత్, అరుణ్ కుమార్, కళ్యాణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తరుణీష్ జత్యాకు అండగా ఎన్ఆర్ఐ రోహిత్

**జాతీయ ఆర్చరీలో తరుణీష్ ప్రతిభ - రెండుసార్లు ఏపీ ఛాంపియన్**

**విశాలాంధ్ర - గూడూరు** : గూడూరు పట్టణంలోని అర్జున ఆర్చరీ అకాడమీలో ఆర్చరీ (విలు విద్య) శిక్షణ పొందుతోన్న తరుణీష్ జత్యాకు స్పాన్సర్ గా ఎన్ఆర్ఐ రోహిత్ కుమార్ ముందుకొచ్చారు. గూడూరుకు చెందిన కోదండపాణి కుమారుడు తరుణీష్ ఆర్చరీ క్రీడలో అత్యంత చిన్న వయసులోనే అద్భుతాలు సృష్టిస్తున్నాడు. ఇప్పటికే రెండు సార్లు అండర్ 14, 19 విభాగాలలో ఏపీ ఛాంపియన్‌గా నిలిచాడు. అలాగే మూడు సార్లు జాతీయ స్థాయిలో రాణించాడు. తరుణీష్ సాధించిన విజయాలకు సంబంధించిన ఫోటోలను ఆయన తండ్రి కోదండపాణి వాట్సప్ స్టేటస్ లో పెట్టి ఉండడం అమెరికాలో ఉన్న గూడూరు వాసి, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శీలం కిరణ్ కుమార్ తనయుడు ఎస్. రోహిత్ కుమార్ స్పందించారు. తరుణేష్ కు స్పాన్సర్ గా ఉంటానని, ఆర్చరీ క్రీడలలో ఏ ప్రాంతంలో ప్రాతినిధ్యం వహించినా ఆ ఖర్చులన్నీ తానే అందిస్తానని, క్రీడా సామాగ్రికి అవసరమైన సాయం అందిస్తానని చరవాణిలో తరుణీష్ తండ్రి షటిల్ క్రీడాకారుడైన కోదండపాణికి తెలిపారు. దీంతో ఆయన ఎన్ఆర్ఐ రోహిత్ కు కృతజ్ఞతలు తెలిపారు. తన కుమారుడిని జాతీయ స్థాయి క్రీడాకారుడిగా తీర్చిదిద్దిన అర్జున ఆర్చరీ అకాడమీ కోచ్ శివశంకర్ మాస్టర్, దాత రోహిత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆనం పై రాంకుమార్ రెడ్డి ఫైర్

**విశాలాంధ్ర - వెంకటగిరి:** వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామ నారాయణ రెడ్డి పై తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధ్వజమెత్తారు ఇన్ని రోజులు ఆనం తన చర్యలతో నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని మున్సిపాలిటీ పరిధిలో ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడితే నాలుగు కోట్ల రూపాయలు నెల్లూరుకు చెందిన ఆనం కాంట్రాక్టర్లకి వచ్చాయని కౌన్సిలర్లకు అందరికీ న్యాయం చేస్తానని తెలిపారు. జగనన్న లేఔట్ లో జరిగిన అక్రమాల ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో నిజాలు నిగ్గు తేలుతాయని తెలిపారుకార్యకర్తలను ప్రజాప్రతినిధులను భయపెట్టి ప్రలోభాలకు గుర్తు చేస్తూ కాంట్రాక్టు పనులు నిర్వహించిన వారిని కోర్టుకు వెళ్లే విధంగా ప్రలోభాలు పలకడం వారి మీద మమకారం చూపిస్తున్నట్లుగా నటింపు చర్యలు మాకు చేతకాని విధానమని అన్నారు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు ప్రతి ఒక్కరికి తప్పకుండా వస్తాయని అయితే వాటిలో ఎటువంటి తేడాలు ఉన్నా వాటి మీద నీకు తెలుసా చిన్న పరిస్థితి లో ఏర్పడతాయని అన్నారు ఇతర పార్టీల వైపు చూస్తూ బారసారాలు నడుపుతూ ఉన్నారని తెలిసే ముఖ్యమంత్రి పక్కకి పెట్టారని రాపూరులో చెన్ను కుటుంబానికి అన్ని పదవులు దక్కుతాయని మిగిలిన వారిని పట్టించుకోవడంలేదని నిరాశ చెందడంతో కొందరికి కన్వీనర్ల పదవులు ఇవ్వడం జరిగిందని ఇంతకాలం రెవిన్యూ పరంగా పోలీస్ పరంగా కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా నియోజకవర్గాన్ని అంటుకొని ఉండి కార్యకర్తలను కాపాడుకున్నానని తెలిపారు జగనన్న లేఔట్ లో విషయంలో ప్రభుత్వాన్ని మోసం చేసే ప్రయత్నం చేశారని ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పత్తాలేని అంగన్వాడి కార్యకర్తలు

**పిల్లలు ఉన్నచోట టీచర్ లేరు - టీచర్ లేని చోట పిల్లలు లేరు**

**విశాలాంధ్ర- సత్యవేడు:** సత్యవేడు మండల పరిధిలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు సత్యవేడు ఐసిడిఎస్ పరిధిలోని కన్నవరం రెండు,జడేరి అంగన్వాడి కేంద్రాలే నిదర్శనంగా నిలుస్తోంది.శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో మీడియా పరిశీలనలో కొన్ని ఆసక్తికర విషయాలు బట్టబయలయ్యాయి.కన్నవరం అంగన్వాడి కేంద్రం ప్రస్తుతం అక్కడ పాఠశాలకు సంబంధించిన పైకా క్రీడా గదిలో నడుస్తోంది.ఈ నేపథ్యంలో ఉదయం 10 గంటలు కావస్తున్న కన్నవరం అంగన్వాడీ కేంద్రంలో సంబంధిత అంగన్వాడీ కార్యకర్త విధులకు హాజరుకాని వైనం బయటపడింది.కేవలం అంగన్వాడి ఆయా మాత్రం విధులలో ఉండి వంట పనుల్లో నిమగ్నమయ్యారు.పైగా పైకా చిన్నపాటి గదిలో దాదాపు 20 మంది పిల్లలు కూర్చోవడం దీంతోపాటు గదికి బిగించిన తలుపు ఒకటి తీయలేని పరిస్థితి ఏర్పడడంతో పిల్లలకు అవసరమైన గాలి రాక ఊపి రాడక ఇబ్బంది పడే పరిస్థితి వస్తోంది.నిబంధన మేరకు ఉదయం 9 గంటలకు అంగన్వాడి పిల్లలను కేంద్రాలకు తీసుకొచ్చే బాధ్యత ఆయాలపై ఉంది. దీంతోపాటు అంగన్వాడీ కార్యకర్త ఉదయం 9 గంటలకల్లా కేంద్రానికి చేరుకొని పిల్లలకు ఆటలు పాటలు ద్వారా అక్షరాలను నేర్పించాల్సి ఉంది.కానీ ఇవేవీ కొన్ని అంగన్వాడి కేంద్రాలలో అమలు కావడం లేదు. పైగా అంగన్వాడి కేంద్రాల్లో విధులు నిర్వర్తించాల్సిన అంగన్వాడి కార్యకర్తలు కొందరు ఇండ్లలో ఉండడంతో ఆయా నే చూసే

పరిస్థితి నెలకొంటుంది. అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడి కార్యకర్తలు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని, తన పరిశీలనలో తేలిందని ఇటీవల అంగన్వాడీ కార్యకర్తల సమావేశంలో స్వయానా స్థానిక ఎంపీడీవో బాల గణేష్ స్పష్టం చేయడం గమనా ర్హం.అలాగే జడేరి అంగన్వాడి కేంద్రాన్ని మీడియా 9:30 గంటల సమయంలో సందర్శించిన నేపథ్యంలో కేవలం ఆయా మాత్రమే అందుబాటులో ఉండగా పిల్లలు ఎవరు లేకపోవడం గమ నార్హం.అయితే అక్కడ అంగన్వాడి కార్యకర్త పోస్టు గత మూడు ఏళ్లుగా భర్తీకి నోచుకోలేదు. సంబంధిత ఆయా దీనిపై కోర్టును ఆశ్రయించడంతో పోస్ట్ భర్తీలో జాప్యం జరుగుతోంది. అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై సంబంధిత సూపర్వైజర్ శ్రీదేవి పర్యవేక్షణ నామమాత్రంగా ఉండడంతో అంగన్వాడీ కార్యకర్తలు అందరూ కేంద్రాలకు ఇష్టారాజ్యంగా వెళుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఐసిడిఎస్ అధికారులు దీనిపై స్పందించి అంగన్వాడి కేంద్రాలకు కార్యకర్తలు సక్రమంగా, సకాలంలో హాజరయ్యేటట్లు చర్యలు తీసుకోవడంతో పిల్లలకు అ ఆ లు నేర్పించేటట్టు శ్రద్ధ చూపాలని పలువురు పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

## లోకేష్ యువగళం వైకాపా పతన యాత్ర

**భయపడుతున్న పెద్దిరెడ్డి - రోజా పాలిట ఐరన్ రాడ్**
**పుంగనూరు టిడిపి పరిశీలకులు డాక్టర్ ఎస్.బి.సుధాకర్ రెడ్డి**

**విశాలాంధ్ర - పుంగనూరు:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యవగళం వైకాపా పతన యాత్రని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పుంగనూరు పరిశీలకుడు డాక్టర్ ఎస్ బి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ విషయం అర్థం కావడం వల్లే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లోకేష్ పాదయాత్రను చూసి భయపడి అవాకులు చవాకులు పేలుతు న్నారని అన్నారు. పెద్దిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ లోకేష్ టిడిపికి గుదిబండ అన్నారని, అయితే వైకాపా నెత్తిన బండ రాయని గుర్తిస్తే మంచిదని చెప్పారు. మరో మంత్రి ఆర్ కె రోజా అన్నట్టు లోకేష్ ఐరన్ లెగ్ కాదని వైకాపా పాలిట పెద్ద ఐరన్ రాడ్ అని చెప్పారు. లోకేష్ యువ గళం ప్రారంభం కాగానే వైకాపాలో అసమ్మతి గళం వినిపిస్తున్నదన్నారు. జగన్ అవినీతి, అణచివేత ధోరణి నచ్చని ఎమ్మెల్యేలు ఇప్పుడు ఒక్కొక్కరుగా గళం విప్పుతున్నారని తెలిపారు. నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ జగన్ పై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. అలాగే మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి, ఆదం ప్రభాకర్ రెడ్డి తిరుగుబాటుకు సిద్దమవుతున్నారని చెప్పారు. ఆఖరికి జగన్ నమ్ముకున్న రెడ్డి సామాజిక వర్గం నుంచే అసమ్మతి ప్రారంభం అయ్యిందని చెప్పారు.లోకేష్ పాదయాత్రకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్టు రాష్ట్ర పాలన పిచ్చి వాడి చేతిలో రాయిలా మారిందన్నారు. ప్రజల్లో కూడా నిరసన ప్రారంభం అయిందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు టిడిపి గాలి వీస్తోందని చెప్పారు. ఈసారి టిడిపి ప్రభంజనంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్ కె రోజా కొట్టుకుని పోక తప్పదని సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## సచివాలయ సిబ్బంది బాధ్యతగా పని చేయాలి

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** సచివాలయ సిబ్బంది విధి నిర్వాహణలో బాధ్యతగా పని చేయాలని ఎంపీడీవో మోహనమురళీ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యా లయంలో వెల్ఫేర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థను సిబ్బంది అభి వృద్ధి పదంలో నడిపించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని పిలుపుని చ్చారు. విధినిర్వా హణలో సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారిని విధిగా గుర్తించి వారికి అందజే యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు ఉన్నారు.

## ఎస్ఐగా భాద్యతలు స్వీకరించిన కృష్ణయ్య

**విశాలాంధ్ర - రామకుప్పం :** మండల నూతన ఎస్ఐ గా కృష్ణయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు ఇక్కడ పనిచేస్తున్న ఉమామహేశ్వర్ రెడ్డి బదిలీపై వెళ్ళడంతో జిల్లా కేంద్రంలో విఆర్ లో విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్యను ఉన్నతాధికారులు రామకుప్పం ఎస్ఐ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలన్నారు అక్రమ రవాణాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెంట్ ధరించి ప్రమాదాలను నివారించా లన్నారు కాగా ఇంతకు ముందు ఇక్కడ ఎస్ఐ గా భాద్యతలు నిర్వహించిన ఆయన రెండవ సారి రామకుప్పం ఎస్ఐ గా భాద్యతలు స్వీకరించిన ఆయనకు మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

## గణనాధుని సన్నిధిలో శైలజచరణ్‌రెడ్డి

**విశాలాంధ్ర - ఐరాల :** స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి శిశు సంక్షేమ శాఖ రాయలసీమ జోనల్ చైర్మన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వీరిని ఆలయ అధికారులు సాగుతూ, స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి ఎంపీటీసీ లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవాస్తవాలు మాట్లాడితే తాట తీస్తాం

**- యూత్ అధ్యక్షులు రాగూరి భార్గవ్ రెడ్డి**

**విశాలాంధ్ర - ఐరాల :** మా చిత్తూరు జిల్లా పెద్ద దిక్కు పెదాయన రాష్ట్ర మంత్రి వర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి గురించి గానీ ,మా ప్రియతమ నాయకుడు ఎం .ఎస్ .బాబు గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. నీవు వార్డ్ మెంబర్ గా కూడా గెలవలేని నువ్వు ఏఅర్హత తో పాద యాత్ర చేస్తున్నావో చెప్పు మీ ప్రభుత్వం లో జన్మ బూమి కమిటీలతో ఎన్ని అక్రమాలకు పాల్పడినరో చర్చకు సిద్ధమా లిపుతలపట్టు ప్రజలు ముచ్చటగా మూడు సార్లు మీ పార్టీని ఓడించారు. ఈ సారి కూడా జరిగేది. నీవు చేసే పాద యాత్ర బూటకమని ప్రజలందరికీ తెలుసు 2024 పూతలపట్టు లో ఎగిరేది మళ్ళీ వైఎస్ఆర్సీపీ జండా నే రాష్ట్రంలో అధికారం లోకి వచ్చేది వైఎస్ఆర్సీపీ పార్టీ నే మా జగన్ అన్న నే 30 సంవత్సరాలు ముఖ్య మంత్రి పదవి జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపడతాడని ఐరాల మండల యూత్ కన్వీనర్ తెలిపారు.

## జగనన్న కాలనీని తనిఖీ చేసిన ఎంపీడీవో

**విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు:** మండలంలోని రామానాయుడు పల్లి జగనన్న కాలనీ ని శుక్రవారం నాడు ఎంపీడీవో శ్రీదేవి పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం జగనన్న ఇంటి నిర్మాణం చేపట్టిందన్నారు ఈ పథకాన్ని మనం సద్వినియోగం చేసుకొని ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు అదేవిధంగా బిల్లులు కూడా సకాలంలో అందిస్తున్నామని ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మాకు తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తామని ఆమె అన్నారు తరువాత ఆవిలకండిగా పాఠశాలను తనిఖీ చేశారు ఈ కార్యక్ర మంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మరాజు పల్లి ససివాలయం తనిఖీ చేసిన ఎంపీపీ

**విశాలాంధ్ర - పెద్దపంజాణి :** మండలం లోని అమ్మరాజుపల్లి పంచాయితీ సచివాలయం ,కురపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం పెద్దపంజాణి మండల ఎంపీపీ ఎన్ రెడ్డప్ప తనిఖీ చేశారు సచివాలయ సిబ్బంది హాజరైన రిజిస్టర్ ను పరిశీలించారు పంచాయతీలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా లబ్ధి పొందేలా చూడాలన్నారు సిబ్బంది సకాలంలో విధులకు హాజరై రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తేవాలని వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు అనంతరం కురవపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య బోధించాలన్నారు అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులు సూచించారు ఈ కార్యక్రమంలో సామినేరు పంచాయతీ ఉప సర్పంచ్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ తపస్వికి ఘన నివాళి

**విశాలాంధ్ర - పలమనేరు :** తెలుగువారి సాంస్కృతి సాంప్రదాయాలను చిత్ర పరిశ్రమ ద్వారా విశ్వవ్యాప్త చేసిన కళాతపస్వి కె విశ్వనాథ్ కు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామం దిరంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు తులసీనాథం నాయుడు, పుష్ప, ఎల్లంపల్లి నరేంద్ర, శివ శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తా

**మాస్టర్ ప్లాన్ ప్రకారం పాలకమండలి ఉభయ దారులు చర్చించి నిర్ణయం తీసుకోండి**
**ముఖ్యమంత్రి సహాయంతో ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు నా వంతు సహకారం చేస్తా : పెద్దిరెడ్డి**

**విశాలాంధ్ర - ఐరాల :** సత్య ప్రమాణాల దేవుడు అయినా శ్రీ స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయకుని ఆలయం పరిసరాల అభివృ ద్ధికి ఎల్లవేళలా సహకరిస్తా అని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ మరియు మైనింగ్ శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అన్నారు. మంత్రివర్యులు శుక్రవారం ఉదయం కాణిపాకంకు వచ్చి శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకుని సేవలలో పాల్గొన్నారు. కాణిపాకం వచ్చిన మంత్రివర్యులకు పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు, చైర్మన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో వెంకటేశ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికి స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొనేలా ఏర్పాటు చేశారు. అనంతరం ఆయనకు మూషిక మండపంలో వేద పండి తుల ఆశీర్వచనం కల్పించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎమ్మెల్యే, ఈవో, పాలకమండలి చైర్మన్ లతో మంత్రివర్యులు చర్చించారు. మాస్టర్ ప్లాన్ పథకంకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రణాళి కను సిద్ధం చేస్తు న్నామని ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సత్య ప్రమాణాల దేవుడైన శ్రీ వరసిద్ధి వినాయకు ని ఆలయ అభివృద్ధికి అన్ని వేళలా సహకరిస్తానని అన్నారు. మాస్టర్ ప్లాన్ రానున్న కాలంలో భక్తులకు మరిన్ని ఏర్పాట్లు చేసేలా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి వద్ద ఈ విష యమై చర్చిచేందుకు ఎప్పుడైనా సిద్ధం అన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు ప్రజాప్రతినిధులు ,అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో ఆలోచనా సామర్థ్యం పెంచాలి

**విశాలాంధ్ర - ఐరాల :** విద్యార్థులలో ఆలోచనా సామర్థ్యం పెచాలని ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఐరాల మండలం, నాంపల్లి క్లస్టర్ లోని ఇరువారం పల్లె ఎంపీపీ స్కూల్ ని, కలికిరి పల్లె ఎంపీపీ స్కూలు ను మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి సందర్శించారు. ఇరువారం పల్లె పాఠశాల నందు మధ్యాహ్నం భోజనం పరిశీలించి స్వయంగా పిల్లలకు వడ్డించడం చేశారు. అలాగే ఎస్ఏ 1 జవాబు పత్రాలను పరిశీలించి పిల్లలకు తగు సూచనలు తెలియజేశారు. అనంతరం కలికిరిపల్లి పాఠశాల నందు పిల్ల లను విద్య సామర్థ్యం పై పరీక్షించారు .అలాగే వర్క్ బుక్స్ కంప్లీట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్ర హ్మణ్యం, రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.

## వరసిద్ధుని ఆదాయం 99,01,458 రూపాయలు

**విశాలాంధ్ర - ఐరాల :** స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు గల హుండీ లెక్కింపు ద్వారా99,01,458 రూపాయలు అలాగే బంగారం 50 గ్రాములు, వెండి ఒక కేజీ 300 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 930, యూఏఈ థరీమ్స్ 25, ఆస్ట్రేలియా డాలర్స్ 1015, కెనడా డాలర్స్ 135, ఇంగ్లాండ్ పౌండ్స్ 10, సింగపూర్ డాలర్స్ 12, మలేషియా రింగ్ ఇట్స్ 847 15 రోజులుగాను ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు,విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, హేమమాలిని, పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, కోదండ పాణి, దేవస్థానం సిబ్బంది మరియు యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయం

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** పాఠశాల పూర్వ విద్యార్థుల దాతృత్వం అభినందనీయమని ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వైవీ వసుమతీదేవీ అన్నారు. శుక్రవారం 1980 87లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులైన ప్రసాద్, పద్మజ, పంకజరాణి, రాజశేఖర్, హరిబాస్కర్, ఆనందలు ప్రతి ఏటా హిందీ భాషా దినోత్సవాలకు కోసం రూ. 25 వేలు పాఠశాల ఖాతాలో ఫిక్సిడ్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ. చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాంటి పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించడం సంతోషకరమన్నారు. పాఠశాల ఖాతాలో ఫిక్సిడ్ డిపాజిట్ చేసిన నగదుపై వచ్చే వడ్డీని ప్రతి ఏడాది హిందీ బాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని దాతులు తెలిపారు. అలాగే పంకజరాణి వారి తల్లి దండ్రులు ఇరగం గురుస్వామి, మునిలక్ష్మమ్మ జ్ఞానకారం పాఠశాలకు రూ. 20 వేలు విలువ జేసి ప్రింటర్ను అందించారు. గంతలో కూడా పదో తరగతి హిందీ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి వారికి కూడా పోత్సాహ నగదు బహుమతి. అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు. పాఠశాలకు ప్రింటర్ను వితరణ చేస్తున్న పూర్వ విద్యార్థిని

## 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం

**- మున్సిపల్ చైర్మన్ హలీం భాష!**

**విశాలాంధ్ర - పుంగనూరు:** రాబోయే 2024 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపు లక్ష్యంగా పార్టీ కన్వీనర్లు గృహ సారధులు ముందుకు వెళ్లాలని మున్సిపల్ చైర్మన్ హలీం భాష పేర్కొన్నారు పట్టణంలోని ఎనిమిది సచివాలయ పరిధిలో ఉన్న వార్డు కన్వీనర్లు గృహ సారధుల పరిచయ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ నూతనంగా ఎంపిక అయిన వార్డు కన్వీనర్లు గృహ సారధులు ఇప్పటినుండే 2024 ఎన్నికలు లక్ష్యంగా పెట్టుకుని వార్డుల పరిధిలో ప్రజలతో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు మరి ముఖ్యంగా మన నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోకసభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత కన్వీనర్లకు ఉందన్నారు ఈ నెల 7వ తేదీన పట్టణంలో ఉన్న అన్ని సచివాలయాల్లో కన్వీనర్లు గృహ సారుదులు బహిరంగ సమావేశం జరుగునని ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి వార్డు కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొండవీటి నాగేంద్ర కన్వీనర్లు గృహ సారుదుల పట్టణ అధ్యక్షుడు వరద రెడ్డి కౌన్సిలర్లు కాంతమ్మ రాఘవేంద్ర భారతి నాయకులు ఎస్విటి కిషోర్ సలామత్ ఎండి గౌస్ సచివాల సిబ్బంది తతలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతోనే విద్యార్థుల ప్రగతి సాధ్యం

**విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:** నాణ్యమైన విద్యతోనే విద్యార్థుల ప్రగతి సాధ్యమని జిల్లా మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ప్లానింగ్ కోఆర్డినేటర్ గుణశేఖర్ రెడ్డి అన్నారు. కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం కోఆర్డినేటర్ ఆక్రమంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నిర్మాణంలో ఉన్న రెండవ దశ నాడు -నేడు పనులను పరిశీలించి వాటి వివరాలు తెలుసుకున్నారు.తదుపరి పదవతరగతి విద్యార్థులతో సమావేశమై మొదటి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రగతిని సమీక్షించి మంచి ప్రగతి సాధించినవిద్యార్థులను అభినందించారు . చివరి గ్రేడ్ పొందిన విద్యార్థులు గురించి వివరాలు తెలుసుకుని వారు రాబోవు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత కావడానికి తగిన ప్రణాళిక వేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు . మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ప్రభుత్వం అందిస్తున్న 'జగనన్న విద్యా కానుక' సామాగ్రిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం పోకల తాతయ్య, ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్దులు, రాజేంద్ర, వేణుగోపాల్ , దొరస్వామి, రహ్మత్ బాషా, మధుసూదన్ రెడ్డి,సైదుల్లా తదితరులు ఉన్నారు .

## ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి

**విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:** ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లేఅవుట్ లో శుక్రవారం ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో పరిశీలించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గృహ నిర్మాణాలను సకాలంలో పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టామని నిర్మాణాల్లో సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. వెలుగు సంఘాల నుంచి లబ్ధిదారులకు అవసరమైన రుణం త్వరితగతిన మంజూరు చేయాలని సి సి వాహిద్ కు సంఘమిత్రల కు సూచించారు. మార్చి నెల ఆఖరి కల్లా మంజూరైన గృహాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని సూచించారు. గృహాలు పూర్తయిన లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని నిర్మాణాల ప్రారంభించే వారికి తొందరగా బిల్లులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు.లబ్ధిదారులు ఎంపీడీవో వెంట హౌసింగ్ ఏఈ త్యాగరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ చంగల్ రాయలు, సచివాలయ సిబ్బంది సునీల్, రోహిణి, భరత్, ప్రకాష్ ,తదితరులు ఉన్నారు.

## భూ రీ సర్వేను పరిశీలించిన ఆర్డిఓ

**విశాలాంధ్ర - పాలసముద్రం :** మండలంలోని బాలకృష్ణాపురం ఆముదాల సచివాలయ పరిధిలో జరుగుతున్న భూ రీ సర్వేను నగరం ఆర్డిఓ సుజనా శుక్రవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే చాలా పకడ్బందీగా జరగాలని ఎవరికి అన్యాయం జరగకూడదని ఆమె అన్నారు అదేవిధంగా రైతుల కూడా దగ్గరుండి వారి భూములకు హద్దులు ఏర్పరచుకో వాలన్నారు తర్వాత ఎవరైనా మరణించి ఉంటే వారి భూములను వారి వారసులు తగిన ఆధారాలు చూపించి మార్పు చేసుకోవాలన్నారు తర్వాత సచివాలయం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబు ఆర్ ఐ వీఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నారాయణాద్రి కళ్యాణ మండపం 2ను ప్రారంభించిన మంత్రి

**విశాలాంధ్ర - ఐరాల :** తవణంపల్లి మండలం ఐరాల క్రాస్ రోడ్డు సమీపంలోని వైయస్సార్సీపి మండల కన్వీనర్ హరి రెడ్డి నూతనంగా నిర్మించిన వెంకటాద్రి కళ్యాణమండపం 2 ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు, చిత్తూరు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మరియు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన నూతన పెద్దపంజాణి సింగల్ విండో చైర్మన్

**విశాలాంధ్ర - పెద్దపంజాణి :** నూతనముగా ఎన్నికైన పెద్దపం జాని మండల సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డివారి ఓబుల్ రెడ్డి శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రరెడ్డిని కలిసి పుష్పగుచం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి వర్యులు రామచంద్రారెడ్డి తమపై నమ్మకం ఉంచి తనకు సింగిల్ విండో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు ప్రేత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు వైసిపి పార్టీకి మండలంలో బలోపేతం తన వంతు కృషి చేస్తానన్నారు అలాగే సహకార బ్యాంకు అభివృద్ధి కి మంత్రి ఆశీర్వాదం తో పాటు సహకారం కావాలని కోరగా సానుకూలంగా స్పందించి నట్లు అయన తెలియచేసారు. ఆయన తో పాటు వైసీపీ నాయకులు అఖిల్ రెడ్డి పాల్గొన్నారు

## ఘనంగా కాశీ యాత్ర...

**విశాలాంధ్ర - వి. కోట :** మండల కేంద్రంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కాశి యాత్ర ఉత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక వేణుగోపాల స్వామి గుడి నుండి స్వామి వారు పుర వీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణసంఘం సభ్యులు ఎస్. తివరత్నాచారి, బి. యం. రామమూర్తి ఆచారి, ఆర్. కుమార్ ఆచారి, ఏ. సురేష్ ఆచారి ఎస్. మురళి ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే మా అజెండా.. గడప గడపకూ సంక్షేమం

**విశాలాంధ్ర - వి. కోట:** రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకూ సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రధాన అజెండా అని పలమనేరు శాసనసభ్యుడు ఎన్. వెంకటేగౌడ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మద్దిమాకులపల్లి సచివాలయం పరిధిలోని నడమంత్రం, నడమంత్రం ఎస్సీ కాలనీల్లో గడప గడప కూ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛేర్మెన్ జి. శ్రీనివాసులు, ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపిపి లక్ష్మణ్ రెడ్డి, సర్పంచ్ దామోదర్, ఉప సర్పంచ్ శ్రీదేవి ప్రభాకర్, పంచాయతీ కన్వీనర్ రాధాకృష్ణ , ఎంపిటిసి రామరత్నమ్మ, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, , వి. కోట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ అక్మల్, సింగిల్ విండో డైరెక్టర్ షేక్ ఆదం సేట్, రెస్కో డైరెక్టర్ భూపతి, ఎంపీడీవో బాలాజీ, ఏపివో అశోక్ రెడ్డి, వ్యవసాయ,ఉద్యానవనశాఖఅధికారులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర్నాథ్ రెడ్డి తొడలు కొట్టుకోవడం వల్ల ఆయింట్ మెంట్ రాసుకోవడం తప్ప ఉపయోగం లేదు...

**- లోకేష్ ఒక కామెడీ పీస్ : వెంకటేగౌడ**

**విశాలాంధ్ర - వి. కోట :** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా పలమనేరు లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన అలాగే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పైన చేసిన ఆరోపణలపై స్పందిస్తూ స్థానిక శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడ శుక్రవారం ఉదయం వి. కోటలో పాత్రికేయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదిరెడ్డి రామచంద్రారెడ్డిపై నోరు పారేసుకుంటున్న లోకేష్ ను ఉద్దేశించి కామెడీ పీస్ గా అభివర్ణిస్తూ లోకేష్ చిన్న చిన్న జోకులకెక్కువ జబర్దస్త్ కు తక్కువ అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రి గా ఉన్న మీ నాన్నే ఏం చేయలేకపోయారు. నువ్వేం పీక్కుంటావ్ అన్నారు. కాలేజి రోజుల్లో మీ నాన్న ను రామచంద్రారెడ్డి దేంతో కొట్టాడు అడిగి తెలుసుకో అన్నారు. ఈ సారి ఎన్నికల్లో కుప్పంలో నువ్వు మీ నాన్న పొర్లు దండాలు పెట్టినా ఏం పీకలేరన్నారు . మీ తాత ఎన్టీఆర్ ను మీ నాన్న వెన్నుపోటు పొడిస్తే నువ్వు మంత్రి వయ్యావు. ప్రత్యక్షంగా ప్రజా క్షేత్రంలో నువ్వు వార్డు మెంబర్ గా కూడా గెలవలేవు లోకేష్ గుర్తుంచుకో అన్నారు. వి. కోటలో మాట్లాడుతూ తాము వస్తే ఉద్యోగాలు ఇస్తానంటున్నాడు మరి నీ తండ్రి నియోజకవర్గంలో ప్రతి రోజు పది వేల మంది వలసలు వెళ్తున్నారు. అక్కడ ఏంసాధించారన్నారు. అక్కడే ఏం చేయలేక పోయారు ఇక రాష్ట్రంలో ఏం ఇస్తారన్నారు. పలమనేరులో జగన్మోహన్ రెడ్డి కాదు ఆయన బొమ్మపై సామాన్య కార్యకర్త నిలిచినా గెలుస్తాడన్నారు. మాజీ మంత్రి ని పులిగా అభి వర్ణించిన లోకేష్ పులులు అడవిలో ఉంటాయని తెలుసుకో నేను సామాన్య మనిషి ని కనుక ప్రజల మధ్య ఉంటున్నట్టు పేర్కొన్నారు. మాజీ మంత్రి జగన్మోహన్ రెడ్డి ని పదే పదే ఏం రెడ్డి, ఏం రెడ్డి, అని అన్న నువ్వు 2014 లో జగన్మోహన్ రెడ్డి జైలులో ఉన్నప్పుడు కలిసేందుకు వెళ్లావే నువ్వు ఏం రెడ్డి వి ఆయన బొమ్మ తోనే గెలిచి నువ్వు మంత్రివి అయ్యావ్ గుర్తుంచుకో అన్నారు. జగన్మోహన్ రెడ్డి బొమ్మ చూపిస్తే చాలు సామాన్య కార్యకర్త వ్యక్తి కూడా గెలుస్తాడని అదే జగన్మోహన్ రెడ్డి చరిష్మా అన్నారు. పాపం మాజీ మంత్రి అనవసరంగా తొడలు కొట్టుకోవడం వల్ల నొప్పి కి ఆయింట్ మెంట్ రాసుకోవడం తప్ప ప్రయోజనం ఉండదని అన్నారు. ఫ్రస్టేషన్ కు పోయి అనవసరంగా కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రసంగాలు మానుకోవాలన్నారు. కామెడీ పీస్ యువగళంలో జనాలే లేరని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వం లో నాకు ఫలానా పథకం రాలేదు అని నేరుగా ఎవరైనా వచ్చి మీతో చెప్పారా...? ప్రశ్నించారు. అసలు పిల్లలే లేని వారికి అమ్మ వడి ఎలా వస్తుంది అని ప్రశ్నించారు. ఎవర్నో పిలుచుకొచ్చి అనవసర రాద్ధాంతం చేస్తున్న మీరు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సలహాదారు ఎస్.ఎ. గౌస్, ఎంపిపి యువరాజ్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ బాలగురునాద్, సింగిల్ విండో ఛైర్మన్ దవనం భక్తవత్సలం, ఎం. ఆర్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవముగా మహా కుంభాభిషేకం

**విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు:** పులిచెర్ల జాంద్రపేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం లోశ్రీ మహాగణపతి దక్షిణా మూర్తి విష్ణు బ్రహ్మ విష్ణు దుర్గ నూతన విగ్రహ ప్రతిష్టాపన మహా కుంభా భిషేకం శుక్రవారం వైభవంగా నిర్వహిం చారు .ఆలయంలో ఉదయం కలస స్థాపన హెూమాలు పూజలు చేశారు.వేద మంత్రాలతో మహా కుంభాభిషేకం నిర్వహించి మహా మంగళ హారతిజరి పారు.ఆలయ ప్రధా నార్చకులు రాజశేఖర్ దీక్షితులుచక్రధర శర్మ ,మల్లేష్ భర ద్వాజ్,రచనా భరద్వాజ్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయదారులుకమ్మపల్లికి చెందిన కుటుంబసభ్యులుఅన్నదాన కార్యక్రమంచేపట్టారు.

## తాగునీటి కోసం రోడ్డుపై ధర్నా

**పలమనేరు - విశాలాంధ్ర :** రూరల్ మండలంలోని కో లమాసనపల్లె గ్రామంలో గత మూడు రోజులుగా త్రాగునీటి సరఫరా రాకపోవడంతో అక్కడ ఉన్న మహిళలు రోడ్డుపై కొచ్చి ధర్నా నిర్వహించారు.ఈ విషయంపై విలేకరి పంచాయతీ సెక్రటరీ భాస్కర్ వివరణ కోరగా తన భార్యకు ఆరోగ్యం సరిగా లేనందువలన వెళ్లానని అక్కడ ఎవరో వచ్చే నీరును ఆపివేస్తున్నారని తెలిపారు.శనివారం ఉదయం తాగునీటి సరఫరాను ప్రజలకు అందిస్తానని తెలిపారు.అక్కడ ధర్నా చేస్తున్న మహిళలను ధర్నాను విరమించలని కోరారు.

# ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

**ఫిబ్రవరి 6న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు లబ్ధిదారులు తరలిరండి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపు**

**విశాలాంధ్ర- తిరుపతి :** రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు లక్షలాది మందికి ఇంటి స్థలాల నిర్మాణం కోసం 1. 80 వేలు చాలదని కనీసం 5 లక్షలు ఉచితంగా మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు . శుక్రవారం ఉదయం 7 గంటలకు తిరుపతి పద్మావతి పురం కాలనీలో జగనన్న ఇళ్ల లబ్ధిదారుల చే సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి అవసరాలను సమస్యలను తెలుసుకునీ అర్హులైన లబ్ధదారులనుంచి సంతకాలు సేకరించార ప్రతి ఇంటి నిర్మాణానికి ఎంత అవసరమో జగన్ రెడ్డికి తెలుసని అయినా కడగాలు వేసుకోవడానికి కూడా సరిపడని డబ్బులు ఇస్తామని చెప్పడం ఆ డబ్బుతో ఇల్లు కట్టుకోకపోతే ఇంటి స్థలం వాపస్ తీసుకుంటామని లబ్ధిదారులను బెదిరించడం సమంజసం కాదని హెచ్చరించారు. ప్రభుత్వానికి చిత్తు సిద్ధుంటే లబ్ధిదారులు కోరుకున్న మూడవ ఆప్షన్ ప్రకారం ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి లబ్ధిదారులకు అందించాల్సింది పోయి నేడు మీరే కట్టుకోండి లేకుంటే ఇంటి స్థలం వాపస్ తీసుకుంటామని చెప్పడం జగన్ మోసకారితనానికి నిదర్శనం అన్నారు. నిరుపేదలైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిజంగా సహాయం చేయాలనుకుంటే తక్షణమే సిపిఐ ఆలోచన ప్రకారం 5 లక్షల రూపాయలు మం జూరు చేసి పేదల ఇంటి నిర్మాణానికి సహకరించాలని అలాగే కాలనీలో తాగేందుకు త్రాగు నీరు, వీధిలైట్లు లేకపోవడంతో నిరుపేదలైన పేదలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని స్థానిక ప్రజలు సచివాలయంలో తెలియజేసిన పట్టించు కోవడంలేదని వాపోయారు. ప్రతి పేదవాడు ఇంటి పన్ను నీటి పన్ను కరెంటు బిల్లు సక్రమంగా కడతా ఉన్నా వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో సచివాలయ సిబ్బంది పూర్తిగా వైపల్యం చెందారని తక్షణమే కృష్ణారెడ్డి కాలనీకి అవసరమైన త్రాగునీరు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయకపోతే ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో సిపిఐ నగర తిరుపతి నగర్ కార్యదర్శి జె.విశ్వనాథం సిపిఐ నగర్ కార్యవర్గ సభ్యులు రామకృష్ణ లక్ష్మి భాష తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

## త్వరలో గడపగడపకి రాంకుమార్ రెడ్డి

**విశాలాంధ్ర - వెంకటగిరి :** ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ వెంకటగిరిలోని వారి నివాసంలో వెంకటగిరి నియోజవర్గం లోని అన్ని మండల నుండి వచ్చిన వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలు రామ్ కుమార్ రెడ్డి కలిసి శాలువాలతో బొకేలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వెంకటగిరి నియోజవర్గం నాయకులు కార్యకర్తలుతో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి నియోజవర్గ ప్రజలందరకు నాయుకులుకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చినారు మరియు త్వరలో ప్రారంభించు గడపగడప ప్రోగ్రాంలో పాల్గొని ప్రతి ఒక్కరిని వారి గ్రామంలో ఇంటి దగ్గర కలుస్తానని చెప్పినారు .వెంకటగిరి మున్సిపాలిటీలి సిబ్బంది, కార్మికులు రామ్ కుమార్ రెడ్డి ని కలిసి జీతాలను గురించి సమస్యల గురించి వారికి వివరించారు.అనంతరం రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినారు.

## జెసిఐ జాతీయ డైరెక్టర్‌గా ఎన్ బి.హర్షవర్ధన్‌రెడ్డి

**విశాలాంధ్ర- తిరుపతి :** తిరుపతి జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) జాతీయ డైరెక్టర్ (శిక్షణ) గా తిరుపతికి చెందిన ఎన్ బి హర్ష వర్ధన్ రెడ్డి నియమితులయ్యారు. ఆమేరకు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు జెఎఫ్ఎస్. ఎం.కె కార్తికేయన్ నియామక ఉత్తర్వులు పంపారు. ఆయన ఈ పదవిలో ఏడా ది పాటు ఉంటూ, శిక్షణా కార్యక్రమాల నిర్వహణలో మార్గదర్శనం చేస్తారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, వ్యాపార వేత్తలు, మహిళలకు అవసరమైన వివిధ శిక్షణ అంశాల రూపకల్పన, పర్యవేక్షణ చేస్తారు. ఐఐఎం అహ్మదాబాద్ పూర్వ విద్యార్థి అయిన ఆయనకు శిక్షణా రం గంలో ఉన్న అనుభవం, నైపుణ్యాల వల్ల ఈ పదవి వరించింది. గతం లో ఆయ న తిరుపతి శాఖ, రాష్ట్ర కమిటీ అధ్య క్షుడు, జెసిఐ ఫౌండేషన్ డైరెక్టర్, ఆసియా పసిఫిక్ డెవలప్మెంట్ కౌన్సిల్ అభి వృద్ధి అధికారి తదితర బాధ్యతలు నిర్వ హించారు. ఆయన రాయల సీమ నుంచి ఈ పదవి చేపట్టిన మొదటి వ్యక్తి కావ డం విశేషం. హర్ష వర్ధన్ నియా మకం పట్ల పలువురు జెసిఐ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## 17న శ్రీకాళహస్తిలోకి నారా లోకేష్ పాదయాత్ర

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర ఈ నెల 17వ తేదీ శుక్రవారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది. సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలం గుండా సాగే ఈ పాదయాత్ర మొదట తొట్టంబేడు మం దలం చిట్టత్తూరు పంచాయతీ లక్ష్మీపురం వద్ద శ్రీకాళహస్తి నియోజక వర్గంలోకి ప్రవేశించనుంది. నారా లోకేష్ అక్కడ నుంచి కొత్తకండ్రిగ, శివనాధపురం, రాజీవ్‌నగర్ , రామచంద్రాపురం మార్గంలో శ్రీకాళహస్తికి చేరుకుంటారు. 17వ తేదీ రాత్రి శ్రీకాళహస్తిలోనే బస చేయనున్నారు. 18న శ్రీకాళహస్తి మం దలం గుండాపాదయాత్ర చేసి ఏర్పేడు మండలంలోకి ప్రవేశించనున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు టీడీపీ రాష్ట్రకార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం రూట్ మ్యాప్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులువిజయకుమార్,నారాలోకేష్‌పాదయాత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి యువత ఆధ్వర్యంలో శుక్రవారం తొట్టంబేడు మండలం గొట్టిపూడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. హ్యాండ్ రైటింగ్ బుక్స్, పెన్, పెన్సిల్, ఎరేజర్ వంటి వి విద్యార్థులకు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ... కలవగుంట భరత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని తాము ఈ సేవా కార్యక్రమం చేపట్టి నట్లు వారు చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలవగుంట భరత్ రెడ్డి యువతభాను,మణి, రాజు,రాము,శరత్, శ్రీను, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణముఖి నది పై బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమం

**విశాలాంధ్ర - ఏర్పేడు :** మండలం శ్రీకాళహస్తి బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో ఏర్పేడు మండలం లోని మోదుగురుపాలెం స్వర్ణముఖి నది పై బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమం పూజా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి కాంట్రాక్టర్ శ్రీనివా సులు రెడ్డి ఎంపీపీ. గీత. జడ్పిటిసి కావేరి తిరుమలయ్య. వైస్ ఎంపీపీ జమ ల శ్రీనివా సులు. మండల అధ్యక్షుడు గురవారెడ్డి. మోదుగులపాలెం ఇంచార్జ్ మేర్లపూడి రాజేంద్రన్ . మేర్లపూడి మణి. మహిళా అధ్యక్షురాలు మంచు సురేఖ . సర్పంచ్ జయరామయ్య .మండల ఉపాధ్యక్షులు రాజారెడ్డి. కన్నలి లోకనాథం రెడ్డి. కోబాక సర్పంచ్ చంగల్ రాయులు . రాందాస్ . భాస్కర్. యుగంధర్. కొత్త వీరాపురంసర్పంచ్ కృష్ణయ్య. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలను తీర్చండి: ఎఐటియుసి



**విశాలాంధ్ర -వెంకటగిరి:** వెంకటగిరి మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్మికులుఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ కి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ కార్మిక సమస్యలను పరిష్కరించండి 151. 2016 ప్రకారము కార్మికులకు 9 నెలలు హరియర్స్ కార్మికుల ఖాతాల్లోకి జమ చేయాలి ఈపీఎఫ్ బకాయిలు కార్మికుల ఖాతాలోకి పూర్తిస్థాయిలో జమ చేయాలి. ఎన్ .ఎం.ఆర్. వర్కర్స్ కి బకాయిలు వెంటనే జమ చేయాలి కార్మికులను పర్మినెంట్ చేయాలి కార్మిక సమస్యలను పరిష్కరించాలి అని మెమరాం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో, కార్మిక నాయకులు, శేఖర్. రాజేష్. నరేష్, మునిరాజా, అశోక్, శ్రీనివాసులు,నాగేశ్వరరావు, నాగరాజు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు,నాగార్జున, శ్రీనివాసులు, కందప్ప, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు వేణు,సుబ్బయ్య,శ్రీనాథ్,అమరలింగయ్య,రామలింగయ్య,శివరాజ్, శ్రీనివాసులు, పెంచలయ్య, సురేష్, రాజా, నాగరాజు, మనీ, మల్లికార్జున్, ప్రభాకర్, చంగల్ రాయుడు,సూర్య,కుమార్,ప్రకాష్,శంకరయ్య లక్ష్మమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## హెచ్పిసిఎల్ గృహ మిత్ర పథకంలో గూడూరు వాసి విజేత

**విశాలాంధ్ర - గూడూరు :** హెచ్ పీసీఎల్ కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ మిత్ర పథకంలో భాగంగా, తిరుపతిలో నిర్వహించిన మెగా డ్రా కార్యక్రమంలో గూడూరు ఎస్వీఆర్ గ్యాస్ వినియోగదారుడు జీ. వెంకట రమణయ్య 4వ బహుమతి గెలిచుకున్నారు. శుక్రవారం ఎస్వీఆర్ గ్యాస్ ఏజెన్సీ గూడూరు కార్యాలయంలో డీజీఎం అశ్వని అగర్వాల్, సేల్స్ మేనేజర్ మనోజ్ కుమార్, గూడూరు ఎస్వీఆర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఎన్. గోపాల్ రావుల ఆధ్వర్యంలో వెంకట రమణయ్యకు వాషింగ్ మిషన్ అందించారు.

# తరలిపోతున్న తెల్లబంగారం

**స్వర్ణముఖి నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా - నిద్ర మత్తులో అధికార యంత్రాంగం**

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** అధికార పార్టీ నేతలకుతెల్లబం గారం కాసులు కురిపిస్తోంది. స్వర్ణముఖినది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారు. అక్రమ రవా ణా అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం మౌనంపాటిస్తుం డటం తో... అక్రమా ర్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయ లుగా విరాజిల్లుతోంది. అడ్డుకో వడానికి ప్రయత్నించే ప్రజలపై భౌతిక దాడులకు తెగబడుతున్నారు. వారిని నయానా భయానా లొంగదీసుకుంటున్నారు. తెల్లబంగారం అక్రమ రవా ణా వెనుక అధికార పార్టీకి చెందిన ఓ నేత సమీప బంధువు, ముఖ్య అను చరులు ఉండటంతో ప్రభుత్వ యంత్రాంగం సైతం ఏమీ మాట్లాడలేని స్థితికి ఉన్నారు. ఈ దోపిడీ ఇలాగే కొనసా గితే ప్రకృతి సంపద మిగలదు.తిరుపతి జిల్లా తూర్పు మండలాల పరిధిలో ప్రవహించే స్వర్ణముఖి నదిలో లభించే ఇసుకకు చాలా డిమాండు ఉంది. ఇక్కడ లభించే ఇసుక ఎంతో నాణ్యమై నది. అందుకే తిరుపతి, చెన్నై, బెంగళూరు, నెల్లూరు నగరా లతో పాటు శ్రీకాళహస్తి, వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరు పేట, తడతో పాటు పరిసర ప్రాం తాల కు తరలించి అక్రమా ర్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక ట్రాక్టరు ఇసుక దూ రాన్ని బట్టి రూ.3వేలు నుంచి రూ.5వేలు వరకు పలుకు తోం ది. ఇక లారీల ద్వారా పెద్ద నగరాలకు తరలిస్తున్నారు. అక్కడ ఓ లారీ ఇసుక రూ.60వేలు నుంచి రూ.80వేలు వరకు పలుకు తోంది. స్వర్ణముఖినది నుంచి తీసుకెళ్లే ఇసుకను సరిహ ద్దులు దాటించడానికి అక్రమార్కులు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. మొదట స్వర్ణముఖినది నుంచి ఇసుకను తీసుకెళ్లి ఏదైనా ఒక ప్రాంతంలో నిల్వ చేస్తున్నారు. ఆ తరువాత అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ఇసుక అక్రమ వ్యాపారం ద్వారా ఇసుకాసురులకు రోజూ రూ.లక్షల్లో ఆదాయంవస్తోంది.ఏర్పేడు,శ్రీకాళహస్తి,తొట్టం బేడు మండలాలపరిధిలోఈ అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది.

**తొట్టంబేడు పరిధిలో 'ఆమె'దే కీలక పాత్ర...?:** తొట్టంబేడు మండల పరిధిలో స్వర్ణముఖినది నుంచి ఇసుక అక్రమ రవాణా చేయడంతో ఓ మహిళ కీలక పాత్ర పోషిస్తోంది. వైసీపీ అధికా రంలోకి వచ్చినప్పటి నుంచి ఈమె ఇసుక అక్రమ వ్యాపారం ప్రధాన వృత్తిగా పెట్టుకున్నారు. ఈమె కు అధికార పార్టీ నేతల అండ దండలు పుష్కలంగా ఉన్నాయి. ఈ కారణంగా ఈ మహిళను ప్రశ్నించడానికి ఏ అధికారి సాహసిం చడం లేదు. తొట్టంబేడు మండలంలో పెన్నలపాడు, విరూపా క్షపురం ప్రాంతాల్లో ఇసుక రీచ్ కు అనుమతి ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే పెద్దగుంట, గుండేలిగుంట ప్రాం తాల్లో నుంచి కూడా ఇసుక తరలి స్తున్నారు. ఇసుక తరలింపు కోసం పెన్నలపాడు, విరూపా క్షపు రం, గుండేలిగుంట, పెద్ద గుంట గ్రామాల నుంచి స్వర్ణముఖి నదిలోకి రోడ్లు కూడా నిర్మిం చుకోవడంకొసమెరుపు. గుండేలి గుంట, విరూపాక్షపురం, పెద్దగుంట ప్రాంతాల నుంచి ఇసుక తరలించ కూడదని ఇటీవల స్థానికులు వ్యతిరేకించారు. ఈ తిరుగుబాటుకు నాయ కత్వం వహించిన ఓ వ్యక్తుల్లో ఒకరిపై కొందరు దాడిచేశారు. అతనిని బలవంతంగా ఓ కారులో ఎక్కించుకుని కొట్టుకుంటూ శ్రీకాళహస్తికి తీసుకొ చ్చారు. ఇక్కడ ఓ నేత అనుచరుల వద్ద పంచాయితీ నిర్వహిం చారు. ఆయనను బెదిరించారు. దీంతో ఆయన భయపడి మిన్నకుండిపోయారు. ఈయనకు అండగా నిలిచిన ఓ ప్రజాప్రతినిధికి కూడా బెదిరిం పులు రావడంతో ఆయన కూడా రాజీ పోయాడు. గుండేలి గుంట, పెద్దగుంట, విరూపా క్షపురం, పెన్నల పాడు ప్రాంతాల్లో స్వర్ణముఖినది నుంచి ఇసుక పెద్ద మొత్తంలో తోడేస్తుండటంతో పరీవాహక ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇసుక తోడేయడం వలన భూగర్భ జలాలు అడుగంటి పంటలు దెబ్బతింటున్నా యని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో తాగునీటికి ఇబ్బందులు తప్పవని వారు అంటు న్నారు. అధి కారులు ఇకనైనా స్పందించి స్వర్ణముఖినది నుంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు తగు చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రలోభాలకు లొంగడం విడ్డూరం: శ్రీధర్ రెడ్డి పై ఎమ్మెల్యే ఫైర్

**విశాలాంధ్ర - గూడూరు :** చంద్రబాబు నాయుడు ప్రలోభాలకు లొంగిపోవడం విడ్డూరంగా ఉందని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణ సొసైటీలోని తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేయడం అంత సులభమైన విషయం కాదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రలోభాలకు శ్రీధర్ రెడ్డి లొంగిపోయాడన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక పార్టీలో ఉన్నప్పుడు క్రమశిక్షణ చాలా అవసరమన్నారు. నెల్లూరు రూరల్ ప్రజలు జగన్మోహన్ రెడ్డిని చూసి ఓట్లు వేశారే కానీ శ్రీధర్ రెడ్డిని చూసి కాదన్నారు. శ్రీధర్ రెడ్డి వైసీపీలో గెలిచి ప్రజలకు ద్రోహం చేశారన్నారు. ఇప్పటికైనా శ్రీధర్ రెడ్డి ప్రలోభాలకు లొంగకుండా జగన్మోహన్ రెడ్డి వద్దకు వెళితే ఒక అవకాశం ఇస్తారని సూచించారు. ప్రలోభాలకు లొంగి పార్టీ మారిన వారి పరిస్థితి ఇప్పుడు దయనీయంగా ఉందన్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే కూడా వైసీపీలో గెలిచి తర్వాత టిడిపిలో చేరారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్, తాళ్లూరు శ్రీనివాసులు, అజీజ్ ఖాన్, మనుబోలు సతీష్ రెడ్డి, చిల్లకూరు పరంధామిరెడ్డి, అల్తాఫ్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నూతన భవనాలకు ప్రభుత్వం 22 కోట్లు మంజూరు చేసిందని పనులు కూడా వేగవంతంగా జరుగుతూ ఉన్నాయని హాస్పటల్ కొరకు తీసుకున్న పక్కనే ఉన్న ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం సంబంధించిన ఐదు సెంట్ల భూమిని కూడా స్టేడియం కి కేటాయించేలా చర్యలు తీసుకున్నామని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు.గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంకు ఎమ్మెల్యే వరప్రసాద్ విచ్చేశారు. పక్కనే జరుగుతున్న హాస్పిటల్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ కు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతూ ఉన్నాయన్నారు. గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ కు డివిజన్ లోని పేద ప్రజలందరూ ఎక్కువ సంఖ్యలో వస్తూ ఉంటారని, ఈ హాస్పిటల్ ను జిల్లా హాస్పిటల్ గా చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి 22 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. నూతన భవన నిర్మాణాలు జరుగుతూ ఉన్నాయని, పక్కనే ఉన్న ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంకు సంబంధించిన ఐదు సెంట్లు భూమిని హాస్పిటల్ నిర్మాణాలకు తీసుకున్నారని తెలిపారు. అయితే ఈ స్థలం క్రీడాకారులకు ఎంతో అవసరం కాబట్టి ఆ ఐదు సెంట్ల భూమిని తిరిగి స్టేడియంలోనే ఉంచాలని ఉన్నతాధికారులకు సూచించామన్నారు. దీనికి అధికారులు అంగీకరించారన్నారు. కాంట్రాక్టర్ ఆ స్థలాన్ని వదిలివేసి మిగతా ప్రాంతంలో నిర్మాణ పనులు చేయాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ హజరత్ బాబు, నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, బత్తిని విజయకుమార్, సతీష్ రెడ్డి, అన్నం మురళి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు స్మశాన వాటికలకు చేతి బోర్లు ఏర్పాటు

**- మరు భూమిలో తీరిన నీటి కష్టాలు**

**విశాలాంధ్ర - ఏర్పేడు :** సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్యకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు ఏర్పేడు మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామపంచాయతీ లోని మూడు స్మశాన వాటిక లకు ఒకే రోజు మూడు బోర్లను డ్రిల్లింగ్ చేసి... వారం రోజుల్లోనే మూడు స్మశాన వాటిక లకు చేతి బోర్లు ఏర్పాటు చేసి సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య హ్యాట్రిక్ సాధించారు. మరు భూమిలో నీటి సమస్య లేకుండా తీర్చారు . వేసవికాలం వచ్చిందంటే మరు భూమిలో అంత్యక్రియల సందర్భంగా నిటి సమస్యతో ప్రజలు అవస్థలు పడేవారు . ఈ సమస్యను గుర్తించిన ఏర్పేడు సర్పంచ్ మరియు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నళ్ళ పాలెం శివయ్య మరు భూమి ప్రాధాన్యతను గుర్తించి ఆ సమస్యలు పరిష్కరించేందుకు దృష్టి సారించారు . ఏర్పేడు సర్పంచిగా పనిచేసిన వారిలో ఎవరు కూడా స్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేయని విధంగా ఏర్పేడు సర్పంచ్ నల్ల పాలెం శివయ్య అభివృద్ధి చేసి చూపారు. వారంలోనే మూడు స్మశాన వాటిక లకు మూడు బోర్లు వేసి మూడు బోర్లకు చేతిపంపులను అమర్చి నీటి ఎద్దడి సమస్యను తీర్చారు. ఈ చేతి బోర్ల ద్వారా కేవలం స్మశాన అవసరాలకే కాకుండా.. పశువులు, గొర్రెలు మేపే వారికి కూడా తాగునీటి సమస్య తీరనుంది. శ్రీ వ్యాసాశ్రమం సమీపంలోని కమ్మ వీధి, బజార్ వీధి,పల్లి వీధి, తదితరులు ఉపయోగించే స్మశాన వాటిక వద్ద ఒక బోరును డ్రిల్ చేశారు. యాదవ వీధి వారు ఉపయోగించే మరో స్మశాన వాటిక (ఏర్పేడు జిల్లా పరిషత్ హై స్కూల్ వెనక భాగాన) లో మరొక బోరును డ్రిల్ చేశారు. శ్రీనివాస నగర్ కు చెందిన గిరిజనులు ఉపయోగించే మరో స్మశాన వాటికలో (అంటే ఏర్పేడు సబ్ స్టేషన్ సమీపంలో) మూడవ బోరునుడ్రిల్ చేశారు. గ్రామపంచాయతీలో ప్రజలు చివర మజిలిలో ఎలాంటి అవస్థలు పడకుండా ఉండటం కోసం శివయ్య చేసిన ఈ ప్రయత్నం ఫలించడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, మండల ఇన్చార్జి గున్నేరు కిషోర్ రెడ్డిల నేతృత్వంలో ఈ పనులను పూర్తి చేశారు . ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజేంద్రప్రసాద్ ,పంచాయతీ కార్యదర్శి ముని కృష్ణారెడ్డి ,ఉప సర్పంచ్ లక్ష్మయ్య పాగాలి సర్పంచ్ గాది రాజేశ్వరి,వా ర్డు సభ్యులు తులసి భాస్కర్, డిష్ కృష్ణయ్య ,మానస లతోపాటు, వైసిపి నాయకులు నల్ల పాలెం పవన్ కుమార్ ,నల్లపాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి, దొరికిపేరి సుబ్రహ్మణ్యం రెడ్డి, నల్ల పాలెం హేమాద్రి రెడ్డి పలువురు గ్రామస్తులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి చేతులు మీదుగా చేతి బోర్లను ప్రారంభించనున్నట్లు నల్ల పాలెం శివయ్య తెలిపారు.

## ప్రొఫెసర్ కె.ఎన్. గణేష్‌ను సన్మానించడం సంతోషం : మన్నెం రామిరెడ్డి

**విశాలాంధ్ర - రేణిగుంట :** పద్మశ్రీ పురస్కార గ్రహీతల్లో ఉన్న ప్రొఫెసర్ కె.ఎన్. గణేష్ ను సన్మానించడం సంతోషంగా ఉందని శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మన్నెం. రామిరెడ్డి తెలిపారు. రేణిగుంట మండలం కరకంబాడి - తిరుపతి రహదారిలో శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్ కె.ఎన్. గణేష్ ను కళాశాల యాజమాన్యం చైర్మన్ మన్నెం.రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం. రామసుబ్బారెడ్డి , మన్నెం. అరవింద్ కుమార్‌రెడ్డిలు సన్మానించారు. గణతంత్ర దినోత్స వం సందర్భంగా భారతదేశ ప్రభుత్వం ప్రకటిం చిన పద్మశ్రీ పురస్కార గ్రహీతల్లో ఉన్న తిరుపతి ఐ. ఐ. యెస్. ఈ. ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. గణేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా మరి యు పుష్పగుచం తో సత్కరించారు. ఈ సంద ర్భంగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ రంగంలో ప్రొఫెసర్ చేసిన సేవలను గుర్తించి ఎంతో ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ పురస్కారం ని అందించటం ఎంతో గర్వకారణం అని తెలిపారు. కళాశాల డైరెక్టర్ లు మాట్లాడుతూ గణేష్ వంటి గొప్ప వ్యక్తులతో పరిచయం మాకు గర్వకారణంగా ఉందని తెలిపారు. ప్రొఫెసర్ గణేష్ మాట్లాడు తూ మొదటగా శ్రీ రామ కళాశాల యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలుపుతూ, పరిశోధన రంగంలో శ్రీరామ కళాశాలకు కావాల్సిన సహాయం అందించటానికి ఎల్లపుడు ముందు ఉంటాను అని తెలియచేసారు.

## నేదురు మల్లిని కలిసిన ఏఎంసీ చైర్మన్



**విశాలాంధ్ర - వెంకటగిరి :** ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ ని వెంకటగిరిలోని వారి నివాసంలో బాలాయపల్లి మండలనాయుకులు వెంకటగిరి చైర్మన్ సింగంశెట్టి.భాస్కరావు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు రామ్ కుమార్ రెడ్డి గారిని కలిసి పూలమాలతో శాలువాల తో ఘనంగా సత్కరించారు. అనంతరం బాలాయపల్లి మండల నాయకులు కార్యకర్తలుతో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బాలాయపల్లి మండల ప్రజలకు వెంకటగిరి నియోజవర్గ నాయుకులు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చినారు.

## భక్తకన్నప్ప ధ్వజస్తంభానికి పంచలోహ తొడుగులు బహూకరణ

**విశాలాంధ్ర -శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి పట్టణంలలోని భక్తకన్నప్ప ఆలయ ధ్వజస్తంభానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టరు రవిసన్నారెడ్డి శుక్రవారం పంచలోహ కవచ తొడుగులు బహూకరించారు. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ పంచలోహ తొడుగులను స్వీకరించారు. దాత రవిసన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా జ్ఞానప్ర సూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శన ఏర్పాట్లు చేశా రు. అనంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకట ముని, పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు పాలమంళం నీలా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర రూట్ మ్యాప్ పరిశీలన

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రూట్‌మ్యాప్‌ను శుక్రవారం శ్రీకాళహస్తి పార్టీ నేతలు పరిశీలించారు. శ్రీకాళ హస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఆ పార్టీ నేతలు శ్రీకాళహస్తి పట్టణం, తొట్టంబేడు మండలాల పరిధిలో నారా లోకేష్ పాద యాత్ర ఎలా సాగాలనే అనే అంశంపై చర్చించారు. నారా లోకేష్ నడిచే మార్గాలను వారు పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, కిషోర్ రెడ్డి, బాబురెడ్డి ,వేణురెడ్డి, వెంకటయ్య, ప్రతాప్, ప్రవీణ్, బాలాజీ రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రకాష్ నాయుడు, శ్రీనివాసులు, లోకేష్ బాబు బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ముక్కంటికి రూ.8లక్షల విలువ చేసే వంట పాత్రల వితరణ

**విశాలాంధ్ర -శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నెల్లూరు నగరానికి చెందిన మురళీకృష్ణ హోటల్ అధినేత సుబ్బారావు అనే భక్తుడు శుక్రవారం రూ.8లక్షల విలువ చేసే వంట పాత్రలు వితరణ చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ వంట పాత్రలు స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలి యచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనరు మల్లికార్జున్ ప్రసాద్, పోటు ఇంచార్జ్ మునిరెడ్డి, రాంబాబు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ముక్కంటి అన్నదానానికి రూ.లక్ష విరాళం

**విశాలాంధ్ర -శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాదుకు చెందిన నళిని మోహన్, కుటుంబ సభ్యుల కలసి శుక్రవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## అధిక మామిడి దిగుబడికి సకాలంలో మందులు స్ప్రే చేయాలి

**విశాలాంధ్ర - పాకాల :** మామిడి రైతులు అధిక మామిడి దిగుబడి కై సకాలంలో తగిన మోతాదులో మందులను స్ప్రే చేయాలని ఉద్యానవన శాఖ అధికారిని శైలజ తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లి గ్రామపంచాయతీ కావలి వారి పల్లెలో మామిడి తోటలో ఏర్పాటు చేస్తున్న డ్రిప్ పైపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి రైతులు ఇమ్మిడా క్రోఫ్లేట్ వంటి మందులను మామిడిపంటపై స్ప్రే చేయడం వల్ల మంచి దిగుబడులు వస్తాయని కావున రైతులందరూ ఈ విషయాలను గుర్తుంచుకొని అధిక దిగుబడి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీ ఏ ఏ కౌశిక్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసి మృతి

**విశాలాంధ్ర - పాకాల :** శుక్రవారం తెల్లవారుజామున పాకాల మండలంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో తమిళనాడు వాసి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు రాష్ట్రం వేలూరు పట్టణానికి చెందిన గుణశేఖర్( 60) తన కుటుంబ సభ్యులతో కలసి క్వాలిస్ వాహనంలో తిరుమల వెళుతూ శుక్రవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాం తంలో పాకాల మండలం కోనపరెడ్డివల్లి వద్ద పూతలపట్టు ం నాయుడు పేట జాతీయ రహ దారిపై ఆగి ఉన్న జాతీయ రహదారి మరమ్మతులు చేసే పెట్రోలింగ్ వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో గుణశేఖర్ అక్కడికక్కడే మృతి చెందగా క్వాలిస్ వాహనంలో ఉన్న ఇరువురికి మరియు పెట్రోలింగ్ వాహనంలో ఉన్న నర్సింహారెడ్డి అనే వ్యక్తికి స్వల్ప గాయాల య్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయ పడ్డ వారిని సమీపంలోని పి. కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. . గుణశేఖర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై పాకాల సీఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.